ఘనంగా రామాబాయి జయంతి

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 7 : భారత రాజ్యాంగ నిర్మాత డా బీఆర్ అంబేద్కర్ సతీమని రామాబాయి 126వ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు.బీజేపి దళిత మోర్చ అధ్యక్షుడు రాచకొండ సాగర్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో రామాబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అయ్యన్నగారి భూమయ్య, రాజేశ్వర్ రెడ్డి, రాజు, భాస్కర్, శ్రీనివాస్, రాజేందర్, మహేశ్, సత్యనారాయణ, హన్మంత్‌రాజు, ప్రమోద్, లింగన్న పాల్గొన్నారు.

భైంసాలో..

భైంసా, ఫిబ్రవరి 7 : మహోన్నత త్యాగ మూర్తి రమాబాయి అంబేద్కర్ అని ది బుద్ధిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా భైంసా అధ్యక్షుడు ప్రసన్నజిత్ హెమ్లె పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఏపీ నగర్, రాహుల్ నగర్, బుద్ధవిహార్‌లో అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. రాహుల్, దమ్మానంద్, అక్షయ్, గణేశ్, నారాయణ్, పరుశురాం, తదితరులు ఉన్నారు.

ఝరి(బీ)లో..

తానూర్, ఫిబ్రవరి 7 : మండలంలోని ఝరి(బీ)లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రమాబాయి జయంతిని మంగాయి సందీప్ ఫౌండేషన్ చైర్మన్ సందీ ప్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ జట్పీటీసీ ఉత్తం బాలేరావు, పెంటేవార్ ధశ్రత్ కల్లూర్, సినిమా డైరెక్టర్ కొత్తూర్ శంకర్, ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్, హెచ్ఎం అలేఖ్య, ఉపాధ్యాయుడు విఠల్, షేక్ హైమద్ బొల్సా, గైక్వాడ్ సాయినాథ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను చక్కగా నడిపించాలి

■ కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 7 : జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు పోషకాహారం ప్రతి రోజూ అందేలా చూడాలని కోరారు. తక్కువ బరువున్న పిల్లలను గుర్తించి పోషకాహారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వ పరంగా వివిధ సరుకులు అందిస్తున్నామని, పక్కదారి పట్టకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి అంగన్‌వాడీలో పిల్లలకు ఆట వస్తువులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. సమయపాలన పాటించని అంగన్‌వాడీలపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. స్త్రీశక్తి పథకం కింద జిల్లాలో అమలవుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. బాలల రక్ష, సఖీ కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్, శిశు సంక్షేమశాఖ అధికారి నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కల్యాణ లక్ష్మి చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

కడెం, ఫిబ్రవరి 7 : పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో అండగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో 52 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీల అమలులో భాగంగా పెళ్లి చేసుకునే ఆడబిడ్డలకు త్వరలో రూ. లక్షతో పాటు తులం బంగారం అందజేయనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఉచితంగా ఆపరేషన్

బాలుడిని పరీక్షిస్తున్న వైద్యులు

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 7 : ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం బుతాయి (బీ)కి చెందిన ఐదేళ్ల బాలుడు తీవ్రమైన కడుపునొప్పితో బుధవారం నిర్మల్‌లోని స్వప్న మల్టీ సూపర్ స్పెషాలిటీ దవాఖానకు వచ్చారు. కొద్ది రోజుల నుంచి కడుపునొప్పి ఉండడంతో ఎన్ని దవాఖానలు తిరిగినా ఫలితం లేకపోవడంతో వైద్యులు పరీక్షించారు. సిటి స్కానింగ్ ద్వారా కుడివైపు కిడ్నీలో రాళ్ళు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే వైద్యులు మల్లేశ్, శశికాంత్ ఆరోగ్య శ్రీ ద్వారా రూపాయి ఖర్చు లేకుండా చికిత్స చేశారు. కుటుంబీకులు వైద్యులను అభినందించారు.

ప్రవేశాలకు అవకాశం

ఖానాపూర్, ఫిబ్రవరి 7 : ప్రభుత్వ డిగ్రీ కళాశాల అనుబంధ సంస్థగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాంఘిక విశ్వ విద్యాలయం(మెట్‌పల్లి)లో 2023-24 డిగ్రీ ప్రవేశాలకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆయా కళాశాల కో-ఆర్డినేటర్ బిల్లా రాజేందర్, కౌన్సిలర్ దశరథం తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఖానాపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిగ్రీ ప్రవేశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బీఏ, బీకాం, బీఎస్సీ, ఆర్ట్, కంప్యూటర్ కోర్సుల్లో అవకాశం ఉంటదని వివరించారు. ఇంటర్ పాసైన వారితో పాటు ఇందుకు సమానంగా ఒకేషనల్, ఓపెన్ ఇంటర్ పాసైనవారు కుడా అర్హులు అని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ అబ్దుల్ హామీద్, అధ్యాపకులు ఉన్నారు.

మామడ : ప్రతిజ్ఞ చేస్తున్న సీపీవో మల్లికార్జున్, గ్రామస్తులు


కుంటాల : గ్రామ సభలో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

■ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మల్లికార్జున్
■ ప్రత్యేక పారిశుధ్యకార్యక్రమం ప్రారంభం
■ పల్లె పల్లెనా గ్రామసభలు

మామడ, ఫిబ్రవరి 7 : పరిసరాల పరిశుభ్రత అతి ముఖ్యమని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి,జగదాంబతాండ గ్రామ ప్రత్యేకాధికారి మల్లికార్జున్ పేర్కొన్నారు. బుధవారం జగదాంబతండా గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామసభ ఏర్పాటు చేశారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 7 నుంచి 15 వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అన్ని గ్రామాల్లో ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు గ్రామసభలు నిర్వహించారు. ఎంపీడీవో రమేశ్, ఎంపీవో గోవర్ధన్, ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామాలను శుభ్రంగా ఉంచాలి

దస్తురాబాద్, ఫిబ్రవరి 7 : గ్రామాలను శుభ్రంగా ఉంచాలని ఎంపీపీ సింగరి కిషన్ పేర్కొన్నారు. మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో బుధవారం ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారులు మాట్లాడుతూ రోడ్లు, డ్రైనేజీలు, ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలు శుభ్రం చేస్తారని పేర్కొన్నారు. బుట్టాపూర్ ప్రత్యేక అధికారి ఎంపీవో అనిల్ కుమార్‌ను గ్రామ పెద్దలు, నాయకులు సన్మానించారు. ప్రత్యేక అధికారులు తహసీల్దార్ ఎండీ జాకీర్, ఎంపీడీవో విజయ్ భాస్కర్ రెడ్డి, డీటీ తెలంగ్‌రావు, ఎంపీవో అనిల్ కుమార్, పశు వైద్యాధికారి సుకన్య, మాజీ సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చేస్తాం..

సారంగాపూర్, ఫిబ్రవరి 7 : గ్రామాల్లో రానున్న వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి లేకుండా చూస్తామని ప్రత్యేక అధికారి, ఎంపీడీవో సరోజ పేర్కొన్నారు. జామ్, మహావీర్‌తండా, హన్మాన్‌తండా గ్రామాల్లో జరిగిన ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీటిని వేసవి కాలంలో కొరత లేకుండా చూడాలని, గ్రామాల్లో తాగునీటి వసతి కోసం ట్యాంక్‌లను శుభ్రం చేయాలన్నారు. అన్ని గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించారు. ఎంపీటీసీలు మహిపాల్ వనజ, రాజు, ఏపీవో లక్ష్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి అశోక్, మాజీ ఉపసర్పంచ్ కరిపె విలాస్, నాయకులు రాజలింగం, దేవన్న, తిరుమలాచారి, లస్మన్న, నారాయణ, చిన్నయ్య, బుచ్చన్న పాల్గొన్నారు.

భైంసా మండలంలో..

భైంసాటౌన్, ఫిబ్రవరి 7 : మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రత్యేక అధికారులు గ్రామాల్లో పర్యటించారు. జీపీల్లో విద్యార్థులు, గ్రామస్తులతో పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. మాజీ ఎంపీపీ కల్పనా జాదవ్, వానల్‌పాడ్ గ్రామంలో ప్రత్యేక పాలన అధికారి ఎంపీవో మోజ మ్ హుస్సేన్, కార్యదర్శి చాట్ల గాయత్రి, మాజీ సర్పంచ్ మాస్కుర్ పెద్ద రాజన్న, దగ్డే ఈశ్వర్, గణేశ్ పాటిల్, రాంకుమార్, తదితరులు పాల్గొన్నారు.

తానూర్‌లో..

తానూర్, ఫిబ్రవరి 7 : మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణపై గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తానూర్ పంచాయతీ ప్రత్యేక అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా పారిశుధ్య పనులు నిర్వహించాలన్నారు. మాజీ సర్పంచ్‌లు తాడేవార్ విఠల్, జాదవ్ మాధవ్ రావు పటేల్, డైరెక్టర్ హున్‌గుందే పుండ్లిక్, కార్యదర్శి జాదవ్ జాలంసింగ్, తదితరులు పాల్గొన్నారు.

ముథోల్‌లో..

ముథోల్, ఫిబ్రవరి 7 : అన్ని గ్రామాల్లో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి తహసీల్దార్ అతిఖొద్దీన్, ఎంపీడీవో సురేశ్ బాబు మాట్లాడుతూ గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించాలని సూచించారు. కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఖానాపూర్ మండలంలో..

ఖానాపూర్ రూరల్, ఫిబ్రవరి 7 : ఖానాపూర్ మండలంలోని సింగాపూర్, కొత్తపేట్‌లో జరిగిన గ్రామసభలకు ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈజీఎస్‌లో మంజూరైన పనులపై గ్రామస్తులతో చర్చించారు. మాజీ సర్పంచ్ కాశవేణి సునీతా రాజన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

గొడిసెరాలో..

లోకేశ్వరం, ఫిబ్రవరి 7 : మండలంలోని గొడిసెరా గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. గ్రామసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి తహసీల్దార్ మోతీరాంను గ్రామస్తులు సన్మానించారు.

లక్ష్మణచాందలో..

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 7 : గ్రామాల్లో ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. అనంతరం పరిశుభ్రతా కార్యక్రమాలు నిర్వహించారు. చెత్త, చెదారం లేకుండా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమాలను ఎంపీడీవో శేఖర్, ఎంపీవో నసీరొద్దీన్ పర్యవేక్షించారు.

కుంటాలలో..

కుంటాల, ఫిబ్రవరి, 7 : ఆయా గ్రామాల్లో గ్రామ సభ నిర్వహించారు. మండల కేంద్రంలో జరిగిన గ్రామ సభలో ఎంపీపీ అప్క గజ్జారాం, గ్రామ ప్రత్యేక అధికారి, తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు. ఫిబ్రవరి 21 నుండి జరగనున్న గజ్జలమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలపై చర్చించారు. పంచాయతీ కార్యదర్శి రాజబాపు పాల్గొన్నారు.

దొడ్డి కొంరయ్య విగ్రహావిష్కరణ

ఖానాపూర్, ఫిబ్రవరి 7 : విద్యానగర్‌లో కుర్మ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొంరయ్య విగ్రహాన్ని నాయకుల తో కలిసి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డి కొంరయ్య పోరాట స్ఫూర్తి ని యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కౌన్సిలర్లు రాజు రా సత్యం, తొంటి శ్రీను, నాయకులు దయానంద్, రమేశ్, షబ్బీర్ పాషా, అమానుల్లాఖాన్, నందిరామయ్య, రాజేశ్వర్, ఖానా పూర్, కడెం, జన్నారం మండలాల నాయకులు పాల్గొన్నారు.

మంత్రి, కమిషనర్‌కు ఆహ్వానం

బాసర, ఫిబ్రవరి 7 : బాసర సరస్వతీ అమ్మ వారి ఆలయంలో ఈ నెల 12వ తేదీ నుంచి 14వ తేదీ వరకు నిర్వహించనున్న వసంతి పంచమి వేడుకల్లో భాగంగా బుధవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, కమిషనర్ అనిల్‌కుమార్‌కు ఆలయ వైదిక బృందం, అధికారులు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఏవో విజయరామారావు, చైర్మన్ శరత్‌పాఠక్, స్థానాచార్యులు, ప్రధాన అర్చకులు ఉన్నారు.

పలువురికి సన్మానం

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 7 : నిర్మల్‌లోని కావేరి గ్రంథాలయంలో ప్రైవేటు ఉద్యోగాలు చేస్తూ ఖాళీ సమయాల్లో చదువుకుంటూ ఇటీవల వెలువడిన ఫలితాల్లో నర్సింగ్ ఉద్యోగాలు సాధించిన పలువురిని బుదవారం నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కోఆర్డినేటర్ భీమేశ్, లైబ్రేరియన్ దీపక్, రాజమణి తదితరులున్నారు.

ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చూడండి

నిర్మల్ అర్బన్, పిబ్రవరి 7 : పట్టణ ప్రజలకు ఇబ్బందుల్లేకుండా పారిశుధ్య పనులను చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ అధికారులను ఆదేశించారు. బుదవారం నిర్మల్‌లోని ఆస్రకాలనీలో చైర్మన్ అధికారులతో కలిసి పర్యటించారు. కాలనీలో అస్తవ్యస్తంగా ఉన్న మురుగు నీటి నాలాను పరిశీలించారు. నాలాతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే మరమ్మతు చేపట్టాలని ఏఈ వినయ్‌ను ఆదేశించారు. కౌన్సిలర్లు అన్వర్ పాషా, ముజాయిద్, కాలనీవాసులు తదితరులున్నారు.

మాజీ సర్పంచ్‌కు పరామర్శ

ఖానాపూర్ రూరల్, ఫిబ్రవరి 7 : ఖానాపూర్ మండలంలోని సింగాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అలకొండ రామకృష్ణను బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో రామకృష్ణ గాయపడ్డాడు. బీఆర్ఎస్ నాయకులు వెంట ఉన్నారు.

గృహజ్యోతి సర్వేకు సహకరించాలి

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 7 : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గృహజ్యోతి పథకం సర్వేకు వినియోగదారులు సహకరించాలని డీఈ నాగరాజు తెలిపారు. బుధవారం నుంచి నిర్మల్ డివిజన్‌లోని అన్ని మండలాల్లో విద్యుత్ శాఖ అధికారులు గ్రామాలకు వెళ్లి లబ్ధిదారుల ఎంపికకు సర్వే చేస్తున్నారని పేర్కొన్నారు. సిబ్బందికి ఆధార్, రేషన్‌కార్డు, సర్వీసు నంబర్, బిల్లింగ్ రసీదును చూపించాలని కోరారు.

అంగన్‌వాడీ కేంద్రం సందర్శన

కుభీర్, ఫిబ్రవరి 7 : మండల కేంద్రంలోని ఒకటో అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం ఇంచార్జి ఎంపీడీవో లింబాద్రి సందర్శించారు. వివరాలను తెలుసుకున్నారు. రిజిస్టర్లను పరిశీలించి స్టాకు వివరాలు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న సరుకులపై ఆరా తీశారు. జేపీఎస్ విజయ్, అంగన్‌వాడీ టీచర్ సత్యశీల ఉన్నారు.

మాజీ ప్రజాప్రతినిధులకు సన్మానం

భైంసాటౌన్, ఫిబ్రవరి 7 : మండలంలోని లింగా గ్రామంలో మాజీ సర్పంచ్ దుప్పె గణేశ్, వార్డు మెంబర్లను బుధవారం గ్రామస్తులు శాలువా, పూలమాలతో సన్మానించారు. నిరంతరం ప్రజలతో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని గ్రామస్తులు కోరారు. కార్యక్రమంలో దినాజీ, బలిరాం, సాయినాథ్, విట్టల్, కార్యదర్శి శ్రీలత, ప్రత్యేకాధికారి రామారావు, వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పుస్పూర్‌లో..

లోకేశ్వరం, ఫిబ్రవరి 7 : పుస్పూర్ గ్రామంలో మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు గ్రామస్తులు సత్కరించారు. సర్పంచ్ సంగెం నర్సయ్య, ఎంపీటీసీ లింగాల మక్కాజీ, ఉప సర్పంచ్ లాలు, పీఏసీఎస్ డైరెక్టర్ బండి ప్రశాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 7 : కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 16న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న సమ్మెకు సహకారం అందించాలని సీఐటీయూ కార్మిక సంఘాల నేతలు బుధవారం జిల్లా పంచాయతీ అధికారికి సమ్మె నోటీసును అందించారు. గ్రామపంచాయతీ వర్కర్లు సమ్మెలో పాల్గొంటున్నారని వారు అధికారికి వివరించారు. నాయకులు సురేశ్, తిరుపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలో గందర గోళం

నర్సాపూర్(జీ), ఫిబ్రవరి 7 : మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు.గ్రామ చెరువు గట్టు కాలువలు అన్యాక్రాంతమవుతున్నాయని అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించు కోవడం లేదని గ్రామసభలో తహసీల్దార్ పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భూయజమాని కోర్టు నుంచి స్టే తెచ్చారని తెలిపారు. స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి వీణా రెడ్డి, ఆర్ఐ వేణుగోపాల్, కోడె సుధాకర్, మైస విజయ్, బర్కుంట నరేందర్, అప్పాల రాజ గంగుబాయి, మిట్టపల్లి రాజేందర్, దత్తు రాం, దర్శనం రాజు, డా,సాయన్న, లక్ష్మణ్, నవీన్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను ప్రశ్నిస్తున్న రైతులు

కస్తూర్బాలో సైన్స్ ఫెయిర్

నర్సాపూర్(జీ), ఫిబ్రవరి 7 : మండల కేంద్రములో గల కస్తూర్బా పాఠశాలలో బుధవారం అగస్త్య ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. 76 మంది విద్యార్థులు, 40 ప్రయోగాలను ప్రదర్శించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు గత రెండు రోజులుగా సైన్స్ ప్రయోగాలపై శిక్షణ ఇచ్చామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వో సునీత, ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ ఆఫీసర్‌కు సన్మానం

సోన్, ఫిబ్రవరి 7 : నిర్మల్ మండలం ముజ్గి గ్రామ స్పెషల్ ఆఫీసర్‌గా నియమితులైన గురునాథంను బుధవారం గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. పంచాయతీ రాజ్ ఏఈగా విధులు నిర్వర్తిస్తున్న ఆయనకు ప్రత్యేకాధికారిగా ప్రభుత్వం నియమించింది. దీంతో గ్రామ పంచాయతీలో పంచాయతీ రికార్డులను పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడిన అనంతరం సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోలాస రాజమణి మల్లేశ్, నాయకులు ఎంబరి గంగాధర్, గ్రామ కార్యదర్శి అశోక్, మహేందర్, రమేశ్, శ్రీనివాస్, తదితరులున్నారు.

వరి పంట పరిశీలన

ముథోల్, ఫిబ్రవరి 7 : ముథోల్‌లోని వరి పంట పొలాల క్షేత్రాన్ని ఏఈవో ప్రవీణ్ పరిశీలించారు. యాసంగిలో వరిలో ఉధృతమవుతున్న కాండం తొలుచు పురుగు యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. కాండం తొలుచు పురుగు నివారణకు ఎకరానికి కార్టప్ హైడ్రోక్లోరైడ్ 4 జీ గుళికలు 8 కిలోలు లేదా, క్లోరాంత్రా నిలిప్లోర్ 0.4 జీ గుళికలు, నాలుగు కిలోలు 20 నుండి 25 కిలోల ఇసుకలో కలిపి బురదలో వేయాలని ఆయన సూచించారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

■ డీఈవో రవీందర్‌రెడ్డి

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 7 : పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో వివిధ అంశాలపై మాట్లాడారు. పదో తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్టడీ అవర్స్ నిర్వహించాలని ప్రత్యేకాధికారి నవితకు సూచించారు. భోజనాన్ని పరిశీలించారు. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీవీలు, సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలి

సోన్, ఫిబ్రవరి 7 : పరీక్షలు దగ్గరపడుతున్నందున విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టాలని జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్‌రెడ్డి సూచించారు. సోన్ మండలం న్యూవెల్మల్ బొప్పారం జడ్పీహెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి స్పెషల్ టెస్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు పరీక్షలు, ప్రత్యేక తరగతులకు హాజరుకావాలని సూచించారు. టీవీలు, ఫోన్లకు పరీక్షల సమయంలో దూరంగా ఉండాలన్నారు. పాఠశాల హెచ్ఎం విద్యాసాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సోన్ : విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో రవీందర్‌రెడ్డి

హెల్మెట్ తప్పనిసరి ధరించాలి..

సోన్, ఫిబ్రవరి 7 : ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించి ప్రయాణం చేయాలని నిర్మల్ పట్టణ సీఐ పురుషోత్తం పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ జానకీ షర్మిల ఆదేశాల మేరకు బుధవారం నిర్మల్‌లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మైనర్ వాహనదారులను పట్టుకొని కౌన్సెలింగ్ ఇచ్చామని సీఐ పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారికి మాత్రమే తల్లిదండ్రులు వాహనం ఇవ్వాలని లేకపోతే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది కృష్ణ పాల్గొన్నారు.

కౌన్సెలింగ్ ఇస్తున్న పట్టణ సీఐ పురుషోత్తం

చదువుతో పాటు క్రీడలు అవసరం

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ భీమారావు

నిర్మల్ అర్బన్, పిబ్రవరి 7 : విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భీమారావు పేర్కొన్నారు. బుధవారం నిర్మల్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అండర్ 10, 12, 14 సంవత్సరాల లోపు బాలబాలికలకు పరుగు పందెం, లాంగ్ జంప్, బ్రాడ్ జంప్ క్రీడా పోటీలను నిర్వహించారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ కార్యదర్శి రమణారావు, అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి శామ్యూల్, పీఈటీలు అన్నపూర్ణ, మంగ్లారపు వెన్నెల, భూమన్న, గిరి, సంజీవ్, పెంటన్న, అలహాస్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధి నివారణకు కృషి చేయాలి

నిర్మల్ చైన్‌గేట్, ఫిబ్రవరి 7 : కుష్ఠు వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎయిడ్స్, టీబీ నివారణ అధికారి డా. రవిందర్ రెడ్డి సూచించారు. జాతీయ కుష్ఠు వ్యాధి నివారణపై పట్టణంలోని సోమార్‌పేట బాలికల ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ తెల్లని, ముదురు గోధుమ వర్ణంగల, స్పర్శ లేని మచ్చలు ఉన్నంటే సమీపంలోని ప్రభుత్వ దవాఖానకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు. మందులు వాడడం వల్ల ఈ వ్యాధి పూర్తిగా నయమవుతుందన్నారు. వ్యాధిగ్రస్తుల పట్ల ఎలాంటి వివక్షత చూపవద్దన్నారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీపీఎంవో రాజేశ్వర్, లెప్రా సొసైటీ ఫిజియోథెరపిస్టు కే కిషన్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం పరమేశ్వర్ ఉపాధ్యాయులు జాఫర్, మోయినొద్దీన్, మునీందర్ రాజు, రామారావు విద్యార్థులు ఉన్నారు.

ఆర్ఎంపీలకు శిక్షణ ప్రక్రియను ప్రారంభించాలి

కుంటాల, ఫిబ్రవరి 7 : ఆర్ఎంపీ, పీఎంపీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు శిక్షణ ప్రక్రియను ప్రారంభించాలని ఆర్ఎంపీ వైద్యుల సంక్షేమ సంఘం భైంసా డివిజన్ అధ్యక్షుడు మోహన్ పేర్కొన్నారు. కుంటాలలో ఆర్ఎంపీల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కార్యదర్శులు అమ్ము ల సాగర్, సిందు సురేశ్, వడ్నం రమేశ్, బ